చదువుల పండగ


బోయినపల్లి: గ్రంథాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రవిశంకర్


ఇల్లంతకుంట: విద్యార్థులకు రాగి జావ అందజేస్తున్న ఎమ్మెల్యే రసమయి బాలకిషన్


గంభీరావుపేట: పాఠశాల భవనాన్ని ప్రారంభిస్తున్న టెస్కాబ్ చైర్మన్ రవీందర్‌రావు


బోయినపల్లి: విద్యార్థులకు దుస్తులు అందజేస్తున్న ప్రజాప్రతినిధులు

దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా విద్యా దినోత్సవ వేడుకలను జిల్లా వ్యాప్తంగా మంగళవారం జెండాలు ఆవిష్కరించి, ర్యాలీలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రంథాలయాలను, పాఠశాలల్లో డిజిటల్ తరగతి గదులను, ప్రారంభించారు. విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, దుస్తులను అందజేశారు.

సిరిసిల్లటౌన్: స్థానిక గీతానగర్ ప్రభుత్వ పాఠశాలలో ఎస్సెస్సీలో టాపర్స్‌గా రాణించిన విద్యార్థులకు జెడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ, మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ ప్రశంసపత్రాలను అందించారు. డీఈవో రమేశ్, ఎంపీపీ పిల్లి రేణుక, జిందం చక్రపాణి, బొల్లి రామ్మోహన్, హెచ్‌ఎం సుభాష్‌రెడ్డి, శ్రీనివాస్, కౌన్సిలర్ సీమాబేగం పాల్గొన్నారు.

బోయినపల్లి: మండలంలోని తడగొండ గ్రామంలో గ్రంథాలయాన్ని చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ప్రారంభించారు.

ఇల్లంతకుంట: స్థానిక ప్రాథమిక పాఠశాలలో అభివృద్ధి పనులను మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ప్రారంభించారు. విద్యార్థులకు దుస్తులు, పుస్తకాలు, రాగి జావ పంపిణీ చేశారు. జెడ్పీ వైస్‌చైర్మన్ సిద్దం వేణు, ఎంపీపీ వెంకటరమణారెడ్డి, వైస్ ఎంపీపీ శ్రీనాథ్‌గౌడ్, ఏఎంసీ చైర్మన్ సంజీవ్, ఎంఈవో బన్నాజీ, సర్పంచ్ భాగ్యలక్ష్మి, ఎంపీటీసీ నర్సయ్యయాదవ్, ఉపసర్పంచ్ సాదుల్, కో ఆప్షన్ సభ్యుడు సలీం పాల్గొన్నారు.

ముస్తాబాద్: మండలంలో ఎంపీపీ శరత్‌రావు, జెడ్పీటీసీ నర్సయ్య, సెస్ డైరెక్టర్ అంజిరెడ్డి, రైతుబంధు సమితి అధ్యక్షుడు గోపాల్‌రావు పాల్గొన్నారు.

వేములవాడఅర్బన్: స్థానిక జెడ్పీహెచ్‌ఎస్, వేములవాడ మండలం చీర్లవంచ ప్రభుత్వ పాఠశాలలో డిజిటల్ తరగతి గదులను, వేములవాడ మండలం రుద్రవరం గ్రామంలో ఏర్పాటు చేసిన గ్రంథాలయాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి, ఎంపీపీ బూర వజ్రమ్మ ప్రారంభించారు. జెడ్పీటీసీ రవి, సర్పంచ్ సత్తెమ్మ, సెస్ డైరెక్టర్ హరిచరణ్‌రావు, ప్రధానోపాధ్యాయురాలు సుహాసిని పాల్గొన్నారు.

అగ్రహారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ వడ్లూరి శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపాల్ తిరుకోవెల శ్రీనివాస్, అధ్యాపకులు మల్లారెడ్డి, వెంకటేశ్వర్లకు జిల్లా స్థాయి ఉత్తమ అవార్డులను అందజేశారు.

గంభీరావుపేట: మండలంలోని లింగన్నపేట తండాలో గివ్ తెలంగాణ సంస్థ సహకారంతో నిర్మించిన బడితో పాటు గ్రామ పంచాయతీ ఏర్పాటు చేసిన గ్రంథాలయాన్ని టెస్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్‌రావు ప్రారంభించారు. ఎంపీపీ వంగ కరుణ, జెడ్పీటీసీ కొమిరిశెట్టి విజయ, సర్పంచ్‌లు చైతన్యరావు, లక్ష్మీ, ఎంపీటీసీలు రేణుక, కవిత, సెస్ డైరెక్టర్ నారాయణరావు, విద్యా కమిటీ చైర్మన్లు బాపురావు, అబ్దుల్ రహీం, ఉపసర్పంచ్ రాజు పాల్గొన్నారు.

వేములవాడరూరల్: మండలంలోని చెక్కపల్లి గ్రామంలో గ్రంథాలయాన్ని వేములవాడ రూరల్ ఎంపీపీ బండ మల్లేశంయాదవ్ ప్రారంభించారు. సర్పంచ్ జైపాల్‌రెడ్డి, ఏఎంసీ వైస్‌చైర్మన్ బాల్‌రెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు ఏశ తిరుపతి, ఎంపీడీవో రాంరెడ్డి, ఇన్‌చార్జి ఎంఈవో రమేశ్ పాల్గొన్నారు.

బోయినపల్లి: మండలం కొదురుపాక, వెంకట్రావుపల్లి, గుండన్నపల్లి పాఠశాలల్లో డిజిటల్ తరగతి గదులను ఎంపీపీ పర్లపల్లి వేణుగోపాల్, సర్పంచ్ గుంటి లత ప్రారంభించారు.

చందుర్తి: మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమాల్లో సింగిల్‌విండో అధ్యక్షుడు తిప్పని శ్రీనివాస్, సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాస్‌రావు పాల్గొన్నారు.

తంగళ్లపల్లి: మండలంలో ఎంపీపీ పడిగెల మానస, సర్పంచులు, ఎంపీటీసీలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వీర్నపల్లి: మండలంలో జెడ్పీటీసీ గుగులోత్ కళావతి కార్యక్రమంలో తహసీల్దార్ తాఫజుల్ హుసేన్, ఎంపీడీవో నరేశ్, సెస్ డైరెక్టర్ మాడుగుల మల్లేశం, ఎంపీటీసీ అరుణ్‌కుమార్ పాల్గొన్నారు.

కోనరావుపేట: మండలంలోని అన్ని గ్రామాల్లోని పాఠశాలలో విద్యా దినోత్సవం సందర్భంగా విద్యార్థులు ర్యాలీలు నిర్వహించారు.


తంగళ్లపల్లి:ఓబులాపూర్ పాఠశాలలో..


వీర్నపల్లి: దుస్తులు అందజేస్తున్న జెడ్పీటీసీ


చందుర్తి: ఎన్గల్‌లో విద్యార్థుల ర్యాలీ


ప్రతిభ విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందిస్తున్న జెడ్పీ, మున్సిపల్ చైర్‌పర్సన్లు అరుణ, కళ


వేములవాడఅర్బన్: డిజిటల్ తరగతి గదిని ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి



కోనరావుపేట: ర్యాలీ తీస్తున్న విద్యార్థులు

క్లుప్తంగా

ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం


దిష్టిబొమ్మ దహనం చేస్తున్న బీజేపీ నాయకులు

ఇల్లంతకుంట: దశాబ్ది ఉత్సవాల పేరుతో కేసీఆర్ సర్కారు ప్రజాధనం వృథా చేస్తోందని నిరసిస్తూ బీజేపీ నాయకులు స్థానిక బస్టాండ్ ఆవరణలో మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు సంతోష్ మాట్లాడుతూ కేసీఆర్ సర్కారు ఏం సాధించిందని దశాబ్ది ఉత్సవాలు నిర్వహిస్తున్నారని, దళితున్ని సీఎం చేస్తామన్న కేసీఆర్ హామీ ఏమైందన్నారు. దళితులకు మూడెకరాల భూమి, దళిత బంధు పథకం ఎన్ని కుటుంబాలకు అందజేశారని ప్రశ్నించారు. కార్యక్రమంలో మామిడి హరీష్, శ్రావణ్, సంపత్, కిషన్, ప్రసన్న, గంగాధర్, శేఖర్, తిరుపతి, వర్ధన్, శ్రీకాంత్, వేణు, చింటు పాల్గొన్నారు.

విద్యా రంగానికి సర్కారు మొండి చేయి


మాట్లాడుతున్న రంజిత్

సిరిసిల్లటౌన్: విద్యా రంగం అభివృద్ధికి తెలంగాణ సర్కారు మొండి చేయిచ్చిందని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి రంజిత్ అన్నారు. మంగళవారం సిరిసిల్లలోని పార్టీ ఆఫీసులో ఏర్పాటు చేసిన ప్రెస్‌మీట్‌లో ఆయన మాట్లాడారు. తొమ్మిదేళ్ల పాలనలో విద్యార్థులు, నిరుద్యోగులను సర్కారు విస్మరించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్యను అందించినప్పుడే సర్కారు సంబరాలు జరుపుకోవాలన్నారు. నాయకులు అరవింద్, రాము, బాబు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికురాలికి సన్మానం


పండుగ భారతిని సన్మానిస్తున్న నాయకులు

ఎల్లారెడ్డిపేట: మండలం రాచర్ల బొప్పాపూర్‌కు పారిశుధ్య కార్మికురాలు పండుగ భారతికి దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా రాష్ట్ర స్థాయి ఉత్తమ కార్మికురాలిగా అవార్డు అందుకోగా మంగళవారం ఆమెను ఘనంగా సత్కరించారు. గ్రామ శుభ్రతలో అలుపెరగకుండా శ్రమిస్తున్న ఆమెకు అవార్డు రావడంపై అభినందనలు తెలిపారు. జిల్లా గ్రంథాలయం చైర్మన్ ఆకునూరి శంకరయ్య, సర్పంచ్ బాల్‌రెడ్డి, ఎంపీపీ పిల్లి రేణుక, జెడ్పీటీసీ చీటి లక్ష్మణ్‌రావు, ఎంపీడీవో చిరంజీవి పాల్గొన్నారు.

సోషల్ ఆడిట్ కొరకు కసరత్తు


ఎంపీడీవో కార్యాలయంలో రికార్డులతో ఫీల్డు అసిస్టెంట్లు

తంగళ్లపల్లి: మండలంలో జూలై నుంచి ఉపాధి హామీ సోషల్ ఆడిట్ ఉండడంతో మంగళవారం ఈజీఎస్ సిబ్బంది రికార్డులు సిద్ధం చేసే పనిలో తలమునకలయ్యారు. ఈ మేరకు ఎంపీడీవో కార్యాలయంలో అన్ని గ్రామాల టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు రికార్డులు పూర్తిచేయడం, సరిచేసే పనిలో పడ్డారు.

ఆరోగ్య ఉపకేంద్రాలకు గ్రహణం

- కొన్ని నిర్మాణాల్లో జాప్యం
- మరికొన్ని పనుల్లో నాణ్యతాలోపం

కోనరావుపేట: గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు నిర్మిస్తున్న ఆరోగ్య ఉపకేంద్రాల నిర్మాణం పనుల్లో జాప్యం జరుగుతోంది. కొన్ని గ్రామాల్లో నిర్మాణాల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించలేదని పలువురు ఆరోపిస్తున్నారు.

నాలుగు ఉప కేంద్రాలు మంజూరు

మండలంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో 28 గ్రామాలు ఉన్నాయి. ఆరోగ్య కేంద్రంతో పాటు 8 ఉపకేంద్రాలు కొనసాగుతున్నాయి. నిమ్మపల్లి, ధర్మారం ఉపకేంద్రానికి సొంత భవనం ఉండగా మిగతా 6 ఉపకేంద్రాలు అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయి. మండలంలో నాలుగు ఉపకేంద్రాలకు కలిపి రూ.64 లక్షలు మంజూరు కాగా సంవత్సరం క్రితం నిర్మాణం పనులు ప్రారంభించారు.


సుద్దాలలో అర్థాంతరంగా నిలిచిన ఉపకేంద్ర భవనం

పనుల్లో నాణ్యతాలోపం

మండలంలోని నిర్మిస్తున్న ఆరోగ్య ఉప కేంద్రాల్లో నాణ్యతాలోపం కనబడుతోంది. వట్టిమల్లలో నిర్మిస్తున్న ఉపకేంద్రానికి వాడుతున్న సిమెంట్ ఇటుకలు నాణ్యత లేకపోవడంతో ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. నిర్మించిన పిల్లర్లలో సలాక కనబడుతుండడంతో నాణ్యతపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మామిడిపల్లిలో భవనం నిర్మించినా, ముగింపు పనుల కోసం మరో రూ. 4 లక్షలు మంజూరు చేశారు. సుద్దాల గ్రామంలో స్లాబ్ లెవల్ వరకు పనులు జరిగినా, మధ్యలోనే పనులు నిలిచిపోయాయి. కోనరావుపేటలో జరుగుతున్న పనులు నాణ్యతతో చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.


మామిడిపల్లిలో పూర్తయినా వినియోగంలోకి రాని ఆరోగ్య ఉపకేంద్రం

అద్దె భవనాలతో ఇబ్బందులు



ఆరోగ్య ఉపకేంద్రాలు అద్దె భవనాల్లో అరకొర వసతుల మధ్య కొనసాగుతున్నాయి. మామిడిపల్లిలో గోపాలమిత్ర భవనంలో కొనసాగిస్తున్నారు. ఆరు భవనాలకు నాలుగింటికే నిధులు మంజూరైనా పనులు సక్రమంగా చేపట్టడం లేదు. సొంత భవన నిర్మాణాలకు నిధులు మంజూరు చేయాలి.

– షేక్ ఫిరోజ్‌పాషా, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు

పనులు నాణ్యతతో చేయాలి



ఆరోగ్య ఉపకేంద్రాల నిర్మాణాలపై పర్యవేక్షణ లేక కాంట్రాక్టర్లు ఇష్టం వచ్చిన రీతిలో నిర్మిస్తున్నారు. అధికారులు పర్యవేక్షించి నాణ్యతతో జరిగేలా చూడాలి. గ్రామాల్లో చేపడుతున్న ఆరోగ్య ఉపకేంద్ర భవన పనులు త్వరితగతిన పూర్తిచేసి వినియోగంలోకి తేవాలి.

– గోపాడి సురేందర్‌రావు, బీజేపీ జిల్లా కార్యదర్శి

నిధులు మంజూరయ్యాయి



నాలుగు ఆరోగ్య ఉప కేంద్రాలకు నిధులు మంజూరయ్యాయి. మామిడిపల్లిలో భవనం పూర్తయినా ఫినిషింగ్ వర్క్ కాలేదు. కోనరావుపేట, సుద్దాల, వట్టిమల్ల ఉప కేంద్రాల భవనాలు కూడా నాణ్యతా ప్రమాణాలు పాటించేలా చర్యలు తీసుకుంటాం.

– అంజయ్య, ఏఈ, పంచాయతీరాజ్

నియామకం

రెడ్డి సంఘం కార్యవర్గం


ఎన్నికైన నూతన కార్యవర్గసభ్యులు

ఎల్లారెడ్డిపేట: మండల కేంద్రంలోని రావిచెట్టు హనుమాన్ రెడ్డి సంఘం నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పారిపెల్లి రామిరెడ్డి, ఉపాధ్యక్షుడిగా యమగొండ కిష్టారెడ్డి, రావుల లింగారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా బందారపు లక్ష్మారెడ్డి, కోశాధికారిగా రావుల ఎల్లారెడ్డి, రైటర్‌గా రావుల రాజు ఎన్నికయ్యారు. పది మంది కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.

పాల ఉత్పత్తిదారుల చైర్మన్‌గా మల్లయ్య



వేములవాడరూరల్: వేములవాడ మండలంలోని లింగంపల్లి గ్రామంలో కరీంనగర్ డెయిరీ పాల ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షుడిగా మంతె మల్లయ్యను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యవర్గసభ్యులుగా సామ రవీందర్‌రెడ్డి, ఆకుల శ్రీనివాస్, పుల్లూరి మహేశ్, సామ మోహన్ రెడ్డి, ఆకుల మల్లేశం, సామ నర్సింహారెడ్డి, సామ తిరుపతిరెడ్డిని ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ సామ కవిత, ఉపసర్పంచ్ పుల్లూరి ప్రేమల, సామ తిరుపతిరెడ్డి, పుల్లూరి రమేశ్ పాల్గొన్నారు.

కల్వర్టు పైనుంచి కింద పడ్డ బైక్

- భార్యాభర్తలకు తీవ్ర గాయాలు
- జనగామ జిల్లా మరిగడి మండలం గూడెల గ్రామవాసులుగా గుర్తింపు

చందుర్తి: అదుపు తప్పి ద్విచక్ర వాహనం కల్వర్టుపై నుంచి కింద పడి దంపతులిద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. వివరాలు ఇలా ఉన్నాయి. చందుర్తి మండలం మల్యాల గ్రామ శివారులోని చర్చి వద్ద మంగళవారం రాత్రి జనగామ జిల్లా మరిగడి మండలం గూడెల గ్రామానికి చెందిన భార్యాభర్తలు ఓరుసు ఎల్లవ్వ-రాములు ద్విచక్ర(పల్సర్) వాహనంపై మెట్‌పల్లి పట్టణంలో ఉంటున్న తమ బంధువుల ఇంటికి వెళ్లి తిరిగి వస్తుండగా చందుర్తి మండలం మల్యాల గ్రామ శివారులోని చర్చి సమీపంలోని కల్వర్టు వద్ద అతివేగంగా రావడంతో ద్విచక్ర వాహనం అదుపు తప్పి కల్వర్టుపై నుంచి కింద పడింది. ఈ సంఘటనలో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. వీరిని 108 అంబులెన్స్‌లో స్థానికులు వేములవాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కాగా వీరి పరిస్థితి విషమంగానే ఉందని స్థానికులు చెబుతున్నారు.

వర్షం పడితే రోడ్డంతా నీరే

కోనరావుపేట: మండలం కొలనూర్‌లో చిన్నపాటి వర్షం పడడంతో రోడ్డుపైన నీరు నిలిచింది. మంగళవారం సాయంత్రం మండలంలోని పలు గ్రామాల్లో చిన్నపాటి వర్షం పడింది. కొన్ని నెలలుగా ఈ ప్రాంతంలో ఇదే పరిస్థితి నెలకొంది. రోడ్డుకిరువైపులా డ్రెయినేజీ నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు.



కేటీఆర్‌ను కలిసిన టీఎన్‌జీవో నాయకులు


కేటీఆర్‌కు మొక్క ఇస్తున్న టీఎన్‌జీవో నాయకుడు ప్రవీణ్

గంభీరావుపేట: మండలంలోని గోరింటాలలో ప్రభుత్వ పాఠశాలలో అదనపు తరగతి గదుల ప్రారంభోత్సవానికి వచ్చిన మంత్రి కేటీఆర్‌ను జిల్లా టీఎన్‌జీవో నాయకులు కలిశారు. ప్రభుత్వం ఉద్యోగుల డీఏను పెంచడంపై హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా పలు సమస్యలను కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఎలుసాని ప్రవీణ్‌కుమార్, కార్యదర్శి గాజుల సుదర్శన్, సహా అధ్యక్షుడు మెట్ట శ్రీకాంత్, కోశాధికారి రియాజ్ పాషా, ఉద్యోగులు ఉన్నారు.

సంక్షిప్త వార్తలు

కళాకారుడికి పరామర్శ

కోనరావుపేట: అనారోగ్యంతో బాధపడుతున్న మండలంలోని నాగారం గ్రామానికి చెందిన కళాకారుడు కీసరి నర్సింగంను జెడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ పరామర్శించారు. జెడ్పీ చైర్‌పర్సన్ వారి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. ఎంపీటీసీ చారి, సింగిల్‌విండో చైర్మన్ రాంమోహన్‌రావు, బండనర్సయ్య నాయకులు మనోహర్‌రెడ్డి, రాఘవ రెడ్డి, సర్పంచులు లావణ్య, అనిల్ పాల్గొన్నారు.

విద్యార్థులకు సన్మానం

చందుర్తి: గురుకుల పాఠశాలలకు ఎంపికైనా ప్రాథమిక పాఠశాల విద్యార్థులు 13 మందిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు వికృర్తి లక్ష్మీనారాయణ, ఎస్ఎంసీ చైర్మన్ మెంగని శ్రీనివాస్, విద్యా కమిటీ సభ్యులు బొట్లవారి శ్రీనివాస్, మర్రి రాజు, పోంచెట్టి రాకేశ్ మంగళవారం సన్మానించారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

ఇల్లంతకుంట: అనారోగ్యానికి గురై ఆస్పత్రిలో చికిత్స చేయించుకుంటున్న మండలంలోని గూడెపుపల్లి గ్రామానికి చెందిన మల్లేశంకు రూ.29 వేల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కును ఎంపీపీ వెంకటరమణారెడ్డి అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ మల్లారెడ్డి, ఎంపీటీసీ ముత్యంరెడ్డి పాల్గొన్నారు.

150 మందికి అన్నదానం

వేములవాడ: వేములవాడ రాజన్న ఆలయం ఎదుట మంగళవారం రాజన్న భక్తులకు, పేదలకు మై వేములవాడ ట్రస్టు ఆధ్వర్యంలో యశ్వంత్ మిత్రబృందం 150 మందికి అన్నదానం నిర్వహించారు. ట్రస్టు సభ్యులు పాల్గొన్నారు.

బాధితుడికి ఆర్థికసాయం

వేములవాడఅర్బన్: వేములవాడ మండలం రుద్రవరం గ్రామంలోని నేరెళ్ల బాలయ్య లాండ్రీ టేల విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌తో మంగళవారం దగ్ధం కావడంతో బాధితునికి రూ.5 వేలు ఆర్థికసాయం సెస్ డైరెక్టర్ హరిచరణ్‌రావు అందజేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మ్యాకల రవి పాల్గొన్నారు.